అక్కన్నపేట: మండల కేంద్రంలో కవిత అరెస్టును నిరసిస్తూ కేంద్రప్రభుత్వ బొమ్మతో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట : జడ్పీచైర్పర్సన్ రోజాశర్మ, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

మద్దూరులో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోశ్ కుమార్, నాయకులు

గజ్వేల్ : అంబేద్కర్ చౌరస్తాలో నల్లా జెండాలతో నిరసన తెలుపుతున్న నాయకులు, చిత్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నిరసన జ్వాల

- ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రోడ్లపై బైఠాయించారు. కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్లజెండాలు పట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. పలు చోట్ల ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్ని కుట్రలు, అరెస్టులు చేసినా ఎంత మంది ఈడీలు, మోదీలు వచ్చినా భయపడేది లేదని నేతలు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మార్చి 16

కొమురవెల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, గులాబీ శ్రేణులు

మిరుదొడ్డి : అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, నేతలు

దౌల్తాబాద్‌లో అందోళన చేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉమ్మడి నర్సింహ్మారెడ్డి

రాయపోల్‌లో అందోళన చేస్తున్న వారితో వాగ్వాదానికి దిగిన పోలీసులు

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

సిద్దిపేట అర్బన్, మార్చి 16 : సిద్దిపేట జిల్లా పరిధిలో రేపటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రేపటి నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జిల్లాలోని 80 పరీక్షా కేంద్రాల వద్ద ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షలు అమలులో ఉంటుందని సీపీ తెలిపారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

కొమురవెల్లి, మార్చి 16 : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సీడీపీవో శారద అన్నారు. శనివారం మండలంలోని మర్రిముచ్చాల అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషణ్ పక్వాడా' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో శారద మాట్లాడుతూ గర్భిణులు ప్రతి రోజు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ పావని, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, పాల్గొన్నారు.

తపాస్‌పల్లికి గోదావరి జలాలు

కొమురవెల్లి, మార్చి 16 : మండలంలోని తపాస్‌పలి రిజర్వాయర్‌లోకి దేవాదుల పైపులైన్ గోదావరి జలాలను అధికారులు శనివారం విడుదల చేశారు. ఇటీవల రిజర్వాయర్‌లో నీళ్లు అడుగంటిపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన సబంధిత అధికారులతో మాట్లాడటంతో శనివారం అధికారులు తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీళ్లను విడుదల చేసినట్లు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పీడీపీ బియ్యం పంపిణీ చేయాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 16 : రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకే గ్రామాల్లోని ప్రజలకు పీడీపీ బియ్యాన్ని పంపిణీ చేయాలని ఫౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. ఈ నెల 14న అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం రేషన్ దుకాణం నుంచి అక్రమంగా పీడీపీ బియ్యాన్ని డీలర్ విక్రయిస్తున్నాడని గ్రామస్తులు డీఎస్‌వోకు సమాచారం అందించారు. డీఎస్‌వో ఆదేశాల మేరకు శనివారం రుద్రారం గ్రామంలో రాజిరెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ అక్రమంగా తరలించిన 48 కిలోల పీడీపీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, గ్రామస్తులు ఉన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం

మిరుదొడ్డి, మార్చి 16 : ఐక్య ఉద్యమ పోరాటాలు చేస్తేనే మాదిగలు రిజర్వేషన్ సాధించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మిరుదొడ్డి టౌన్‌లో ఎమ్మార్పీస్ కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లోని మాదిగలు సమగ్రమంగా ఎదగడానికి ఎమ్మార్పీస్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రధాని మోదీ వర్గీకరణను చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాల భూపాల్, నాయకులు బాబు, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 16 : ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. పరీక్షలకు అన్ని విధాలుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు.

అభివృద్ధే లక్ష్యం

అక్కన్నపేట, మార్చి 16: పార్టీలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్ సూచించారు. శనివారం మండల కేంద్రం పరిధిలో రూ. 20లక్షలతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి ఎద్దడి లేకుండా సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, స్థానిక ఎంపీటీసీ పెసరు సాంబరాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అయిలయ్య, నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

సిద్దిపేట అర్బన్, మార్చి 16 : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నాల ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేశారు. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో నిర్వహించారు. ఈ మేరకు పలు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

నీటిశుద్ధీకరణ మిషన్ అందజేత

బెజ్జంకి, మార్చి 16: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చైతన్య స్పందన , చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధీకరణ మిషన్‌ను శనివారం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన డీఎంహెచ్‌వోగా పుట్టా శ్రీనివాస్

సిద్దిపేట నూతన డీఎంహెచ్‌వోగా పుట్టా శ్రీనివాస్ నియమాకం ఆయ్యా రు. ఈ మేరకు శనివారం కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ఖైరతాబాద్ వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు సిద్దిపేట డీఎంహెచ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వైద్యాధికారులు పాల్గొన్నారు. – సిద్దిపేట, మార్చి 16

మహిళ లకు కుట్టుమిషన్ల పంపిణీ

సిద్దిపేట, మార్చి16 : మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ నివ్వడంతో పాటు కుట్టు మిషన్లను ఉచితంగా అందించారని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని 2,31వ, వార్డులో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, వైస్ చైర్మన్ జంగింటి కనుకరాజులతో కలిసి వెయ్యి మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా 2300 మంది మహిళలు లబ్ధి చేకురిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు నాయిని చంద్రం, బందారం శ్రీలత రాజులతో మున్సిపల్ కౌన్సిలర్లు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వాదం

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట, మార్చి 16 : మండలంలోని వెంకట్‌రావుపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు వడ్డె భారతమ్మ కుమార్తె సునీత పెండ్లి అల్వాలలోని జయ విజయ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, సోలిపేట సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, తోట అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజు, కో- ఆప్షన్ సభ్యులు అహ్మద్, నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలేశ్, ఈదుగల్ల పరశురాములు, పులిగారి గణేశ్, జీడిపల్లి స్వామి, సుతారి రాంబాబు,కుమార్ తదితరులు ఉన్నారు.

జనగామ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి16 : జనగామ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో రూ. 40 లక్షలతో చేపట్టిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల భవనాల మరమ్మతుల పనులు, లద్నూర్, వంగపల్లి గ్రామాల మధ్య రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న మట్టి రోడ్డు నిర్మాణ పనులు, రూ. 5 లక్షలతో చేపటనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, నాయకులు మేక మల్లేశం, కామిడి రమేశ్ రెడ్డి, దాసరి పద్మారెడ్డి, రామడుగు బాలరాజు, జీడికంటి సురేశ్, గ్రామ అధ్యక్షుడు పూల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చేర్యాల, మార్చి 16 : మున్సిపాలిటీ పరిధిలోని 2,5వ వార్డులో శనివారం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్‌లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలను అన్ని వార్డులలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకులు చంద్రయ్య, బందెల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మల్లన్న' తొమ్మిదో ఆదివారం

చేర్యాల, మార్చి 16: కొము రవెల్లి బ్రహ్మోత్సవాల్లో నేడు తొమ్మిదో ఆదివారం కావడంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలి రానున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో పాటు మొ క్కులు చెల్లించుకోనున్నారు. ఐదో ఆదివారానికి సుమారు 50 వేల మంది భక్తులు రానున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. స్వామివారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్నను దర్శించుకోవడంతో పాటు పట్నం వేసి బోనం సమర్పించనున్నారు. స్వామి వారి క్షేత్రానికి తరలివచ్చే భక్తుల కోసం ఆలయ ఈవో బాలాజీ, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సభ్యు లు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

కల్లుగీత సంఘం జిల్లా కార్యదర్శిగా బాలచందర్‌గౌడ్

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 16 : తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శిగా కొండపాక మండలానికి చెందిన అంబటి బాలచందర్‌గౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న బాలచందర్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బబ్బూరు భాస్కర్‌గౌడ్, పాశం శివ తదితరులు ఉన్నారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి

చిన్నకోడూరు, మార్చి 16 : కరెంట్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన చిన్నకోడూరు మండలం అనంతసాగర్‌లో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతసాగర్ గ్రామానికి చెందిన మొంగల లక్ష్మయ్య (55) రోజువారి మాదిరిగానే తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టడానికి బోరు మోటరును ఆన్ చేశాడు. బోరు మోటరు నడవకపోవడంతో స్టాటర్‌ను రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. దీంతో రైతు లక్ష్మయ్యకు చాతి, చేతులకు తీవ్ర గాయాలు కావడంతో పొలంలోనే కుప్పకూలి మృతి చెందాడు. లక్ష్మయ్య భార్య గతంలోనే చెందగా ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

చేర్యాల, మార్చి 16 : చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కమిషనర్ టి.రమేశ్ సస్పెన్షనకు గురికాగా, ఆయన స్థానంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్‌కు ఉన్నతాధికారులు కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. తాజాగా అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్యను చేర్యాల కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. అధికారులు ఆదేశాల మేరకు నర్సయ్య చేర్యాల కమిషనర్ బాధ్యతలను స్వీకరించారు.

రేషన్‌బియ్యం పట్టివేత

వర్గల్, మార్చి 16 : అక్రమంగా తరలిస్తున్న ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన తిరుపతి ఎలాంటి అనుమతి లేకుండా రేషన్ బియ్యం ఆటోలో మండల పరిధిలోని మైలారం గ్రామ శివారు నుంచి తరలిస్తుండగా పట్టుకొని గౌరారం పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టుకున్న టాస్‌ఫోర్స్ పోలీసులు

అమల్లోకి ఎన్నికల కోడ్

- ఏప్రిల్ 18న నోటిఫికేషన్, మే 13న ఎన్నికలు
- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

సిద్దిపేట అర్బన్, మార్చి 16 : సిద్దిపేట జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని చౌదరి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిలా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డితో కలిసి కలెక్టర్ మను చౌదరి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగుతుండగా.. తెలంగాణ రాష్ట్రంలో నాలుగో విడుతలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 9,61,361 మంది ఓటర్లు ఉన్నారని.. 27 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, సర్వీస్ ఓటర్లు 452 మంది ఉన్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలు మెదక్ పార్లమెంట్ పరిధిలోకి, హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి, జనగామ నియోజకర్గంలోని కొన్ని మండలాలు భువనగిరి పార్లమెంట్ పరిధిలోకి వస్తాయన్నారు. జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే హోమ్ ఓటింగ్ కూడా ఉంటుందని.. 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు చేయాలంటే సీవిజిల్ యాప్ ద్వారా చేయవచ్చన్నారు. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వస్తుందని.. మే 13వ తేదీన ఎన్నికలు జరిగి జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో కోడ్ అమలులోకి వచ్చినందున అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 ఎఫ్ఎస్‌టీ టీమ్‌లు, 13 ఎస్ఎస్‌టీ టీమ్‌లు, 26 ఎంసీసీ టీమ్‌లు పని చేస్తాయని జిల్లాలో 10 బార్డర్ చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేస్తామని అడిషనల్ డీసీపీ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

బైక్, ఆటోఢీ : ముగ్గురికి తీవ్రగాయాలు

రామపోల్, మార్చి 16 : బైక్, ఆటో ఢీకొట్టనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, వారి పరిస్థితి విషమంగా ఉండడంతో గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించిన సంఘటన శనివారం రాయపోల్ మండల కేంద్ర సమీపంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం శేరుపలి బందారం గ్రామానికి చెందిన ముత్యంగారి నాగరాజు భార్య, కూతురుతో కలిసి ఉదయం ఇంటి నుంచి బయలు దేరి గజ్వేల్ వైపు వెళ్తుండగా, గజ్వేల్ నుంచి రాయపోల్ వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ముత్యంగారి నాగరాజు, అతడి భార్య బాలమణి, కుమార్తె వైష్ణవి కింద పడిపోవడంతో వారికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారంమేరకు ఎస్సై రఘుపతి హుట హుటిన సంఘటన స్థలానికి చెరుకొని క్షతగాత్రులను 108లో దవాఖానకు తరలించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పాపయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి, మార్చి 16: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అయిల పాపయ్య ఇటీవల మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి,రాజు, శేఖర్‌బాబు, శంకర్ తదితరులున్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

నారాయణరావుపేట, మార్చి 16 : విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్‌డీఎఫ్ మాటిండ్ల పాఠశాలలో 25వ వార్షికోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఒగ్గు కథ వంటి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, ఆర్‌డీఎఫ్ మాటిండ్ల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్, మార్చి 16 : చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది రోహిణి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు చైతన్యం కావాలన్నారు. కార్యక్రమంలో సుజాత, శైలజ, రాణి,సుదర్శనం, అయోధ్యరెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

హుస్నాబాద్, మార్చి 16: హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో శనివారం జరిగిన నమస్తే తెలంగాణ రూరల్ విలేకరి కంభంపాటి సందీప్-సంయుక్తల వివాహానికి మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కోహెడ మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన 'నమస్తే తెలంగాణ' విలేకరి గొరిట్యాల లక్ష్మణ్ కుమారుడు పవన్-నిర్మల వివాహానికి హాజరయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అనితారెడ్డి, నాయకులు ఉన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం

హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని

హుస్నాబాద్, మార్చి 16: లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారమవుతాయని హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని కోర్టులో జరిగిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్న చిన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు దేశంలోని అత్యున్నత న్యాయస్థానం అవకాశం కల్పించిందని, దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు కక్షిదారులను విచారించడం ద్వారా కేసులను పరిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 105 కేసులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 183 కేసులు మొత్తం 288 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శివరంజని

లోక్ అదాలత్‌కు విశేష స్పందన

సిద్దిపేట టౌన్,మార్చి 16 : జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుంచి విశేష స్పందన లభించింది. క్షణికావేశంలో చేసిన తప్పులను పరిష్కరించుకోవడానిక లోక్ అదాలత్ సరైన వేదిక అని అన్నారు. జడ్జిలు మురళీమోహన్,మిలింద్ కాంబ్లే,శ్రావణి యాదవ్, న్యాయవాదులు పాల్గొన్నారు.